క్లుప్తంగా

అశ్వవాహనంపై శ్రీహరి విహారం



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో శ్రీహరి

కర్నూలు కల్చరల్‌: సంకల్‌బాగ్‌ హరి హర క్షేత్రంలో నిర్వ హిస్తున్న శ్రీదేవి భూదేవి సహిత శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆరో రోజు గురువారం విశేష పూజలు నిర్వ హించారు. శ్రీవారి మూలమూర్తులు, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకం విశేష అర్చన, లక్ష్మీపతి హోమం, సుదర్శన హోమాలు నిర్వహించారు. రాత్రి శ్రీవారిని అశ్వవాహనంపై నగరంలోని పురవీధుల్లో ఊరే గించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. చతుర్వేద స్వస్తి, భాగవత పురాణం భక్తులను అలరిం చాయి. కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కల్లె చంద్రశేఖర్‌ శర్మ, కార్యదర్శి హెచ్‌కే రాజశేఖర్‌రావు, గౌరవ సలహాదారు హెచ్‌కే మనోహర్‌రావు, సభ్యులు కేజీ ప్రభా కర్‌, శివరాం ప్రసాద్‌ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



మాట్లాడుతున్న డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్‌ కమిషనర్‌ శ్రీధర్‌

కర్నూలు (న్యూటౌన్‌): ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్‌ కమిషనర్‌ శ్రీధర్‌ సూచించారు. రోడ్డు భద్రత 35వ మాసోత్సవాల సందర్భం గా గురువారం స్థానిక ఆర్టీఏ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథు లుగా యునైటెడ్‌ ఇండియా ఇన్సూరెన్స్‌ కంపెనీ డీఎం నాగార్జున్‌ రెడ్డి, యూనివర్సల్‌ డీఎం రం గనాథ్‌రెడ్డి, ఇన్సూరెన్స్‌ అధికారులు ఎంఏ హఫీజ్‌, ఎం రమేష్‌బాబు, సయ్యద్‌ మాజ్‌ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీటీసీ శ్రీధర్‌ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు సెల్‌ ఫోన్‌ మాట్లాడుతూ డ్రైవింగ్‌ చేయరాదన్నారు. తప్పనిసరిగా హెల్మెట్‌ ధరించాలని, ట్రిబుల్‌ రైడింగ్‌ చేయకూడదని, తల్లిదండ్రులు మైన ర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌ బెల్ట్‌ ధరించి రోడ్డు నియమాలను పాటించాలన్నారు. అతివేగం పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని డ్రైవర్లకు సూచించారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. అలా నడుపుతూ పట్టుబడితే 6 నెలలు జైలు శిక్ష ఉం టుందని హెచ్చరించారు. నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. తప్పనిసరిగా ఇన్సూరెన్స్‌ కలిగి ఉండాలని, వాహన రికార్డులను అప్‌డే ట్‌గా ఉంచుకోవాలన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్‌ లైసెన్స్‌ కలిగి ఉండా లన్నారు. ఆర్టీఓ రమేష్‌, ఎంవీఐ బాబుకిశోర్‌, అజీజ్‌ఖాన్‌, రాజేష్‌, ట్రాన్స్‌పోర్ట్‌ కానిస్టేబుల్‌ భాస్కర్‌ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎండీ అంజిబాబు

కర్నూలు(సెంట్రల్‌): కేంద్రంలోని బీజేపీ కబం ధ హస్తాల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి శుక్రవారం దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు పిలుపుని చ్చారు. శుక్రవారం కార్మిక, కర్షక భవన్‌లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన రైతు సంఘాలు సమావేశమయ్యాయి. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధి కారంలోకి వచ్చాక మతోన్మాదం పెరిగిపోయిం దన్నారు. రైతులు, కార్మికుల సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. హిట్‌ అండ్‌ రన్‌ చట్టంలో డ్రైవర్లను శిక్షకు పం పే చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. రైతు చట్టాల ఉపసంహరణ సమయం లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీ లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌. మునెప్ప, శ్రీనివాసులు, చంద్రశేఖర్‌, సంఘ బాబా, విజయ్‌, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఉత్తమ డ్రైవర్‌కు అవార్డు

ఎమ్మిగనూరుటౌన్‌: ఆర్టీసీలో 29 ఏళ్ల డ్రైవర్‌గా పని చేస్తూ ఒక్క యాక్సిడెంట్‌ కూడా చేయని ఎమ్మిగనూరు డిపో డ్రైవర్‌ ఎస్‌.రాయుడు జిల్లాలో రెండవ స్థానంలో నిలిచాడు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో ఏపీఎస్‌ఆర్టీసీ డీటీఈఓ శ్రీని వాసులు నుంచి ఆయన అవార్డు పొందారు. దీని తో గురువారం స్థానిక డిపోలో ఆయనకు డిపో ట్రాఫిక్‌ ఇన్స్‌పెక్టర్‌ పంపన్న ప్రోత్సాహక చెక్కు అందజేశారు. డిపో మేనేజర్‌ అమర్నాథ్‌తో పాటు నేషనల్‌ మజ్దూర్‌ అసోసియేషన్‌ డిపో కార్యదర్శి ముస్తక్‌ అహమ్మద్‌ అభినందించారు.

- నేడు రథ సప్తమి (సూర్య నారాయణ స్వామి జయంతి)
- ఆరోగ్య ప్రదాత ఆదిత్యుడి పూజలకు ఏర్పాట్లు
- జిల్లాలోని సూర్యనారాయణ స్వామి ఆలయాల్లో వేడుకల నిర్వహణ

శుభకరుడు.. దినకరుడు



సూర్యనారాయణ స్వామి ఆలయం (ఇన్‌సెట్‌) ఆలయంలో సూర్యనారాయణ స్వామి మూల విరాట్‌

కర్నూలు కల్చరల్‌: మాఘ శుద్ధ సప్తమే రథసప్తమి. 'హిరణ్మయేన సవితా రథేన దేవోయాతి భువనా విపశ్యన్‌' అన్నట్టు సూర్యుని గమనం సప్త అశ్వా లను పూన్చిన బంగారు రథంపై సాగుతుందని, మాఘ శుద్ధ సప్తమి రోజున సూర్య భగవానుడి మకర రాశి ప్రవేశమే ఉత్తరాయణ సంక్రమణం, రథ సప్తమి పర్వదినం. శుభకరుడు, ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి జయంతినే సూర్య జయంతి అని, రథసప్తమి అని పిలుస్తారు. మాఘ శుద్ధ సప్తమి నాడు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకుంటారు. ఈరోజు సూర్యోదయ సమయం లో గ్రహ నక్షత్రాల సన్నివేశం 'రథం' ఆకారంలో ఉంటుందని అందుకే 'రథ సప్తమి' అని పేరొచ్చిం దని పండితులు చెబుతారు.

ఆరోగ్య ప్రదాత

'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్‌' సూర్యారాధనకు ముఖ్యమైన కారణం ఇతడు ఆరోగ్య ప్రదాత. సూర్యుడు ఉదయించే సమయానికి గల కిరణ శక్తి ఉష కిరణాలతో కలిగే వికసన శక్తి చేతనే సర్వజగతి చేతనత్వం పొందుతుంది. అందుకే 'సర్వరుజాపహ' శాంతాయ సర్వపాప హరాయచ, సర్వ వ్యాధి వినా శాయ భాస్కరాయ నమో నమః' అన్ని దుఃఖాలను శాంతింపచేసేవాడు, అన్ని పాపాలను హరించే వాడు, ఆరోగ్యాన్ని ప్రసాదించే కాల స్వరూపుడైన ప్రత్యక్ష దేవుడు సూర్యనారాయణ స్వామి. స్వామి వారిని రథ సప్తమి రోజున ఉపాసించుట వల్ల ఆయురారోగ్య ఐశ్వర్యాలతో పాటు అనంత పుణ్యం ఫలాలను అనుగ్రహిస్తారని శ్రుతి వచనం.

పవిత్రం.. మాఘస్నానం..

మంత్రంలో ప్రణవం, ధర్మంలో అహింస, విద్యలో బ్రహ్మ విద్య, గోవులలో కామధేనువు ఎంత గొప్పవో స్నానాల్లో మాఘ స్నానం అంత గొప్పది. సర్వదేవతా సమన్వయ మాసం అయిన ఈ మాసంలో ప్రతి రోజూ పవిత్రమైనదే. మాఘమా సంలోని మాఘశుద్ధ సప్తమి రోజున సూర్య భగ వానుడు మొట్టమొదటి సారిగా కిరణాలను భూమి మీద ప్రసరింపజేస్తాడని పురాణాలు చెబు తున్నాయి.

ఇవి చేయాలి

- రథసప్తమి రోజు అరుణోదయ సమయంలోనే సూర్యునికి ప్రీతిపాత్రమైన 'జిల్లేడు ఆకులు' శిరస్సు, భుజాలు, హృద యంపైన ఏడు ఆకులు పెట్టుకొని స్నానం చేయాలి.
- సప్తసప్త మహాసప్త, సప్త ద్వీపవసుందరా, సప్తార్క పర్ణమాదాయ సప్తమీ రథసప్తమీ' అం టూ శ్లోకాన్ని పఠిస్తూ స్నానం చేస్తే ఆయు రారోగ్య ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.
- సంక్రాంతికి ముందు పెట్టిన గొబ్బిళ్లను పిడకలుగా చేసి వాటిని వెలిగిం చి తులసి కోట పక్కన సూర్యునికి ఎదురుగా అమర్చుకొని ఆవు పాలతో బియ్యం, బెల్లం, నెయ్యితో తయారు చేసిన పొంగలిని తులసి కోట ముందు సూర్య ప్రతిమను ఉంచి పూజ చేసి పాయసం నైవేద్యంగా పెట్టాలి.
- ఆదిత్య హృదయ పారాయణం చేయాలి.
- 'సమస్కారం ప్రియోభానుః' అం టూ సూర్యునికి నమస్కారం చేస్తే స్వామి అను గ్రహం కలుగుతుంది.
- సూర్యునికి ఎర్రని పూలతో పూజ చేయాలి.
- ఆలయాల్లో మహాసౌర, అరుణ పారాయ ణాలు చేయడం వల్ల లోక కల్యాణం జరుగు తుందని, భక్తులకు సర్వసుఖాలు సిద్ధిస్తాయని పండితులు చెబుతారు.
- దీపారాధనకు జిల్లేడి ప్రమిదలలో ఏడు వత్తులు (7+7 రెండు ప్రమిదలు) ఎర్రటి దూది వత్తులతో చేయాలి. ఆవు నెయ్యి ఉపయోగించాలి.
- ఓం హ్రీం సూర్యాయ నమః అని జపం చేయాలి.
- గ్రహ దోష నివారణకు సూర్యారాధన మం చిదని చెబుతారు.

సూర్య నారాయణ స్వామి ఆలయాల్లో..

- శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలోని పరివార ఆలయాల్లో ఉన్న పంచ భూత లింగాల్లో ఒకటైన సూర్యలింగానికి రథ సప్తమి సందర్భంగా సూర్యోదయ వేళ ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు.
- నంద్యాల పట్టణంలోని సూర్య నారాయణ స్వామి ఆలయంలో రథ సప్తమి వేడుకల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
- కర్నూలు నగర శివారులోని గణపతి సచ్చిదానం ద స్వామి ఆశ్రమంలోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఉదయం 5.30 గంటలకు సద్గురు గణపతి సచ్చిదానంద స్వామీజీచే ఆలయంపైన ఉన్న ప్రత్యక్ష సూర్యనారాయణ భగవానుడికి అర్ఘ్య, పాద్య, ఆచమన, అభిషేక, సూర్య నమస్కార పూజలు, 7 గంటలకు సూర్యనారాయణ స్వామి మూల విరాట్టుకు అభిషేకం, 10 గంటలకు అరుణ హోమం, మహాసౌరయాగం, సూర్య వందనాయతన హోమం, సాయంత్రం 6 గంటలకు స్వామి వారికి విశేష అర్చనలు, జలాభిషేకాలు, 6.30 గంటలకు స్వామీజీ అనుగ్రహ భాషణం కార్యక్రమాలు జరుగు తాయి.
- దేవనగర్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలోని సూర్యనారాయణ స్వామి ఆల యంలో ఉదయం నుంచి స్వామి వారి మూల విరా ట్టుకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణ, భక్తులకు దర్శనం, హోమాలు నిర్వహించనున్నారు.
- తిరుమల తిరుపతి దేవస్థానముల, హిందూ ధర్మ ప్రచార పరిషత్‌ ఆధ్వర్యంలో రథ సప్తమిని పురస్కరించుకొని బి.తాండ్రపాడులోని శ్రైడో పాఠ శాలలో ఉదయం 8 గంటలకు ఆదిత్య హృదయ పారాయణం, సామూహిక సూర్య నమస్కారాలు, యోగాసనాలు విద్యార్థులతో చేయించనున్నారు.

సర్వ వ్యాధి వినాశకారుడు



ఆరోగ్య ప్రదాత, సర్వ వ్యాధి వినాశకారుడు సూర్య భగవానుడు. ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం. సూర్యో పాసన వల్ల సూర్య గ్రహ ప్రభావం వల్ల ఆత్మ శక్తి పెరుగుతుంది. నేత్ర శక్తి పెరుగుదలకు, హృద్రోగ నివారణకు, చర్మ సం బంధ వ్యాధులకు సూర్యుడిని ఆరాధించాలి. ప్రతి రోజు సూర్యోదయాన్నే లేచి స్నానం చేసి సంధ్యావందనంతో పాటు సూర్య నమస్కారా లు చేసి అర్ఘ్య ప్రదానం ఇవ్వాలని వైదిక వాఙ్మ యం చెబుతోంది. – వినయ్‌కుమార్‌ శర్మ, పండితుడు, సూర్యనారాయణ ఆలయం, కర్నూలు

మౌలిక సదుపాయాలు, సుందరీకరణకు ప్రాధాన్యత

- రూ.1.40 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- మేయర్‌ బీవై రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌



కమ్యూనిటీ హాలు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్‌ బీవై రామయ్య, ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌

కర్నూలు (టౌన్‌): నగరంలో మౌలిక సదుపాయాలు, సుందరీకరణ వంటి అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తున్నట్లు నగర మేయర్‌ బీవై రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌ స్పష్టం చేశారు. గురువారం స్థానిక 13వ వార్డు రాజ్‌విహార్‌ జంక్షన్‌లో రూ.40 లక్షలతో స్ట్రీట్‌ స్కేపింగ్‌ అభివృద్ధి, సుందరీకరణ పనులను ప్రారంభించారు. అలాగే 22వ వార్డు అశోక్‌నగ ర్‌లో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ కాల్వల నిర్మాణ పనులు, అలాగే రూ.70 లక్షలతో కమ్యూ నిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో నగరంలో రోడ్ల విస్తరణ, మురుగు కాల్వలు, కల్వర్టుల నిర్మాణం, హిందూ, ముస్లిం, క్రైస్తవ శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.కోట్లు ఖర్చు చేశామన్నారు. శివారు కాలనీ లలో పెద్ద ఎత్తున అభివృద్ధికి శ్రీకారం చుట్టామని వివరించారు. సుందరీకరణ పనులు, పార్కులను అందంగా తీర్చిదిద్దామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ పాలనలో చేసిన అభివృద్ధిని వివరించేందుకు సిద్ధంగా ఉన్నామని, గత ప్రభుత్వం కర్నూలు నగ రానికి ఏం చేసిందో చెప్పాలన్నారు. పార్టీ నగర అధ్యక్షుడు సిటా సత్యనారాయణమ్మ, కార్పొరే టర్లు ఆర్షియా, షేక్‌ అలియా, నాయకులు మెయిన్‌ బాషా, అక్బర్‌, దేవా, లక్ష్మన్న, ఏలియా, షైబల్‌, మున్సిపల్‌ అధికారులు పాల్గొన్నారు.

నేడు హరినామ సంకీర్తన ఉత్సవం

కర్నూలు కల్చరల్‌: ఇస్కాన్‌ ఆధ్వర్యంలో స్థానిక భగీ రథ కాంప్లెక్స్‌లోని పూరీ జగన్నాథ మందిరంలో హరినామ సంకీర్తన ఉత్సవం నిర్వహించనున్నట్లు సెంటర్‌ బాధ్యులు రఘునందన సేవక్‌ ప్రభు తెలి పారు. శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు హరినామ జపయజ్ఞం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఇస్కాన్‌ సభ్యులు, భక్తులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

కల్లూరు: బ్యాంక్‌ ఆఫ్‌ బరోడా ఆధ్వర్యంలో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని బీఓబీ జోనల్‌ హెడ్‌, జనరల్‌ మేనేజర్‌ రితేష్‌కు మార్‌, తిరుపతి రీజనల్‌ హెడ్‌ అమర్నాథ్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నటేకూరు బ్రాంచ్‌ శాఖ నూతన భవనాన్ని వారు ప్రారంభించారు. అనం తరం ఉలిందకొండ, చిన్నటేకూరు ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ సలీంబా షా హాజరై బ్యాంకు అధికారులతో కలిసి పొదుపు సంఘాల మహిళలకు పిబ్రవరి మాసంలో లోన్‌ పొందిన రూ.5 కోట్ల చెక్కును అందజేశారు.

జగనన్నను గెలిపించుకునేందుకు సిద్ధం



సిద్ధం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, తదితరులు



సన్నాహక సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- 18న రాప్తాడులో జరిగే సిద్ధం సభ విజ యవంతం చేయడంపై కార్యకర్తలతో సన్నాహక సమావేశం

కల్లూరు: రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో న్యాయం వైపు నిలబడి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు అందరం సిద్ధంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ నం ద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో కల్లూరు అర్బన్‌, గ్రామీణ, ఓర్వకల్లు మండలాలకు చెందిన నాయకులు, కార్య కర్తలతో సిద్ధం సన్నాహక సమావేశం నిర్వహించి, పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 18న అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో సీఎం వైఎస్‌ జగన్‌మో హన్‌రెడ్డి సిద్ధం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభలో రాయలసీమ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యే లు/సమన్వయకర్తలు పాల్గొంటున్నారు.

ప్రజలను మోసం చేసిన టీడీపీ

2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చం ద్రబాబునాయుడు 600కు పైగా హామీలిచ్చి అధి కారంలోకి వచ్చాక వాటిని అమలుచేయకుండా ప్రజలను మోసం చేశారని ఎమ్మెల్యే కాటసాని ధ్వజమెత్తారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో తేడాను ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న పాలనలో మంచి జరిగి ఉంటే ఓటు వేసి అండగా నిలవాలని కోరారు. ఎన్నికలు దగ్గర పడుతుండ టంతో ఓట్ల కోసం ప్రభుత్వంపై అసత్యాలు, అబ ద్ధాలు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టాలను కుంటున్న పార్టీలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాల న్నారు. డీసీసీబీ చైర్మన్‌ మాధవరెడ్డి, కర్నూలు మార్కెట్‌ యార్డు చైర్మన్‌ మీదివేముల ప్రభాకర్‌ రెడ్డి, కర్నూలు, అన్నమయ్య జిల్లాల వైఎస్సార్‌ సీపీ జోనల్‌ ఇన్‌చార్జ్‌ గాజుల శ్వేతారెడ్డి, కేడీసీసీ బ్యాంక్‌ డైరెక్టర్‌ కేదీ రమణారెడ్డి, వివిధ కార్పొ రేషన్ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, జేసీఎస్‌ కన్వీనర్లు, సమన్వయకర్తలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

17న దక్షిణాది రాష్ట్రాల విద్యా సదస్సు

కర్నూలు సిటీ: నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 17న తేదీన చెన్నైలో దక్షిణాది రాష్ట్రాల విద్యా సదస్సు నిర్వహించనున్నట్లు ఆలిండియా డెమొక్రటిక్‌ స్టూడెంట్‌ ఆర్గనైజే షన్‌ రాష్ట్ర అధ్యక్షుడు వి.హరీష్‌కుమార్‌ రెడ్డి తెలిపారు. గురు వారం నగరంలోని పలు విద్యా సంస్థల్లో ఆ ఆర్గనైజేషన్‌ ఆధ్వర్యం లో సదస్సుల నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన జాతీయ విద్యా విధానం పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేలా ఉందన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని చెన్నైలో సదస్సు నిర్వహించనున్నామన్నారు. విద్యా ర్థులు, విద్యావేత్తలు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

23 నుంచి హ్యాండ్‌బాల్‌ పోటీలు

కర్నూలు (టౌన్‌): ఈ నెల 23, 24 తేదీల్లో నంద్యాల పట్టణంలోని దస్తగిరి రామలింగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో 52వ రాష్ట్ర స్థాయి మహిళా హ్యాండ్‌బాల్‌ చాంపియన్‌షిప్‌ పోటీలు నిర్వహిం చనున్నట్లు నిర్వాహక కార్యదర్శి, సంఘం అధ్యక్షుడు సుబ్బారా యల సుధాకర్‌ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు లీగ్‌–కమ్‌–నాకౌట్‌ పద్ధతిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల పేర్స్‌ ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు కేంద్రపాలిత ప్రాంతమైన దాద్రానగర్‌ హవే లీలో జరిగే జాతీయ స్థాయి మహిళా హ్యాండ్‌బాల్‌ చాంపియన్‌షిప్‌ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

కల్లూరు: కల్లూరు అర్బన్‌ 36వ వార్డు వైర్లెస్‌ కాల నీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీ ఎం నగర కార్యదర్శి రాముడు డిమాండ్‌ చేశారు. గురువారం సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. వేసవి కాలం ప్రారంభం గాకముందే తాగునీటికి ఇబ్బందులు ఏర్పడిందని, సమస్యను పరిష్కరించకుం టే కార్పొరేషన్‌ ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఎస్‌హెచ్‌జీ సభ్యుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు (న్యూటౌన్‌): స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల సమస్యలను పరి ష్కరించాలని గ్రామీణ మహిళా సంఘం జిల్లా కన్వీనర్‌ పి.నిర్మల, ఎస్‌హెచ్‌జీ సం క్షేమ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌.అలివేలు కోరారు. ఈ మేరకు వారు గురు వారం మెప్మా పీడీ నాగశివలీలను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లా డుతూ గత 25 సంవత్సరాలుగా మహిళలు ఐక్యమత్యంతో పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకుని బ్యాంకు రుణాలను తీసుకుని సక్రమంగా చెల్లిస్తున్నారన్నారు. ప్రస్తుతం సున్నా వడ్డీ కేవలం రూ.3 లక్షలకు మాత్రమే పరిమితం చేశారని చెప్పారు. తీసుకున్న మొత్తం రుణానికి సున్నా వడ్డీ వర్తింపజేయాలని కోరారు. అనిమేటర్లకు సభ్యుల ఆధయాన్ని పేరుతో డబ్బులు కట్టాలని చెబితే ఇంత వరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. స్త్రీ నిధి రుణాల్లో అవకతవకలు జరు గుతుంటే చర్యలు తీసుకోవాలని కోరారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షుడు కేపీ వనిత్త, రేవతి, నజియాషేకున్‌, కృష్ణవేణి, పర్వీన్‌, రాధ, కవిత తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఆదోని సెంట్రల్‌: అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదోని ఎస్‌ఐ గోపాల్‌ హెచ్చరించారు. గురువారం ఉదయం ఆదోనికి చెంది న బోయ కుమార్‌, బోయశంకర్‌ రెండు లగేజ్‌ బ్యాగులను తీసుకుని క్యాంకూటర్‌ ఎక్స్‌ప్రెస్‌ సుం చి దిగి ప్లాట్‌ఫాం–1పై నుంచి వెళ్తుండగా అను మానం వచ్చి తనిఖీ చేశామన్నారు. బ్యాగుల్లో కర్ణా టక ఒరిజినల్‌ చాయిస్‌ 90 ఎంఎల్‌ టెట్రా ప్యాకెట్లు ఉన్నాయన్నారు. వాటిని సీజ్‌ చేసి నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. రైల్వేపోలీస్‌ కోర్టులో హాజరుపరిచి నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. ప్యాకెట్లను తక్కువ రేటుకు కర్ణాటకలో కొనుగోలు చేసి అక్రమంగా ఎక్కువ రేటుకు అమ్ముకునేందుకు తీసు కొచ్చినట్లు తెలిపారు. మొత్తం ప్యాకెట్లు విలువ రూ.19,200 ఉంటుందన్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. తనిఖీలలో ఏపీఆర్‌పీసీ లియాఖత్‌, రైల్వే పోలీసు హెడ్‌ కానిస్టే బుల్‌ సాయి, రైల్వే కానిస్టేబుల్స్‌ హుసేన్‌, అలీ, గాదిలింగ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తుంబిగనూరు సమీపంలో..

కోసిగి: మండల పరిధిలోని తుంబిగనూరు గ్రామ సమీపంలోని తుంగభద్ర నది ఒడ్డున నుంచి బైక్‌ల పై అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తుం డగా పట్టుబడినట్లు సెబ్‌ సీఐ మహబూబ్‌ బాషా, ఎస్‌ఐ రమేష్‌ బాబులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం అందిన సమాచారం మేరకు తుంగ భద్ర ఒడ్డున కాపు కాయగా కిలోమీటర్‌ దూరంలో నిందితులు బైక్‌లు, అక్రమ మద్యం బాక్సులు వదిలేసి పరారైనట్లు తెలిపారు. అందులో 10 బాక్సుల్లో 960 ఒరిజనల్‌ చాయిస్‌ డీలక్స్‌ విస్కీ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని, బైక్‌లను సీజ్‌ చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేశామని, దీనిని తీవ్రంగా పరిగణించి నిందితులను బైకుల ఆధారంగా త్వరలోనే పట్టు కుంటామని చెప్పారు. దాడుల్లో హెడ్‌ కానిస్టేబుల్‌ నాగరాజు, కానిస్టేబుల్‌ నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు రవాణా రంగ సమ్మె

కర్నూలు(సెంట్రల్‌): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్‌ విధానాలతో రవాణా రంగాన్ని కుదేలు చేయడానికి పూనుకున్న నేపథ్యంలో శుక్రవారం చేప ట్టనున్న దేశవ్యాప్త రవాణా రంగ సమ్మెను విజయవంతం చేయాలని హైర్‌ బస్‌ డ్రైవర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురు వారం ఆర్టీసీ రీజనల్‌ ఆఫీస్‌ ఎదుట సమ్మె జయప్రదం కోసం హైర్‌ బస్‌ కార్మికులు సమావే శమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిట్‌ అండ్‌ రన్‌ చట్టం తో డ్రైవర్లను శిక్షకు పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకించాల్సి ఉందన్నారు. లేదంటే భవిష్యత్తులో రవాణా రం గం మూతపడే ప్రమాదం ఉందన్నారు. ఈ క్రమంలో దేశవ్యాప్త సమ్మెకు పిలుపు నిచ్చినట్లు చెప్పారు. ఈ సమ్మెలో రవాణా రంగానికి చెందిన ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

కర్నూలు (అగ్రికల్చర్‌): రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయం విస్తరిస్తోందని, ఇం దుకు అనుగుణంగా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌ శేఖర్‌బాబు వ్యవసాయ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఆయన గురువారం గుంటూరు నుంచి వీడియో కాన్ఫరెన్స్‌ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25లో 3.7 శాతం ఎరువుల వినియోగాన్ని తగ్గించే విధం గా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ స్థానంలో పచ్చిరొట్ట ఎరువులు, బయోఫెర్టిలైజర్‌, ఇతర సేంద్రియ ఎరువులను వినియోగించే విధం గా చూడాలని సూచించారు. రైతుల్లోకి ప్రకృతి వ్యవ సాయ పద్ధతులను తీసుకెళ్లి అవగాహన కల్పించా లన్నారు. ఈనెల 21న పీఎం కిసాన్‌ 16వ విడత నిధులు రైతుల బ్యాంకు ఖాతాలకు విడుదలయ్యే అవకాశం ఉందని, ఆ లోపు పెండింగ్‌లో ఉన్న బ్యాంకు ఖాతాలకు ఈ–కేవైసీ చేయించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు నుం చి జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్‌ వరలక్ష్మి, ఏడీ ఏలు సాలురెడ్డి, బాలవర్ధిరాజు, సునీత, మహ మ్మద్‌ ఖాద్రి, అగ్రానమీ ఏడీఏ అరుణకుమారి తది తరులు పాల్గొన్నారు.

18న సెపక్‌తక్రా ఎంపిక పోటీలు

కర్నూలు (టౌన్‌): ఈనెల 18వ తేదీ స్థానిక స్పోర్ట్స్‌ అథారిటీ స్టేడియంలో ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి సబ్‌ జూనియర్‌, జూనియర్స్‌ బాలబా లికలకు సెపక్‌తక్రా ఎంపిక పోటీలు నిర్వహించను న్నట్లు జిల్లా సెపక్‌తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివా సులు గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు వయో పరిమితి సర్టిఫికెట్‌, ఆధార్‌ కార్డు, పాస్‌పోర్టు సైజ్‌ ఫోటోతో హాజరుకా వాలని పేర్కొన్నారు. సబ్‌ జూనియర్‌ క్రీడాకారులు 1 జనవరి 2009 తరువాత, జూనియర్‌ క్రీడాకా రులు జనవరి 2004 తరువాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. ప్రతిభ కనబరచిన క్రీడాకా రులు ఈ నెల 24 నుంచి 25వ తేదీ వరకు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలో నిర్వహించనున్న సబ్‌ జూనియర్‌, జూనియర్‌ రాష్ట్రస్థాయి బాలబా లికల సెపక్‌తక్రా పోటీల్లో పాల్గొంటారని వెల్లడిం చారు. వివరాలకు 94402 57242 సెల్‌ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

భోజన విరామ సమయంలో నిరసన

కర్నూలు (సెంట్రల్‌): రాష్ట్ర ఏపీ జేఏసీ పిలుపు మేరకు ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక పరమైన డిమాం డ్లను నెరవేర్చాలని కోరుతూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లు కలెక్టరేట్‌ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ చైర్మన్‌ సిహెచ్‌ వెంగళరెడ్డి మాట్లాడుతూ.. 11వ పీఆర్‌సీ బకాయిలు, జీపీఎఫ్‌, ఏపీజీఎల్‌ఐ రుణాలను వెంటనే విడుదల చేయా లన్నారు. మూడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న సరెండర్‌ లీవ్‌ బకాయిలను జమ చేయా లన్నారు. 12వ పీఆర్‌సీ ఆలస్యం అవుతుండటంతో 30 పర్సెంట్‌ మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్‌ చేశారు. నాయకులు జవహర్‌లాల్‌, ఎంసీ కాశన్న, రవిప్రకాష్‌రావు, బీసీ శంకరనాయక్‌, మద్దిలేటి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

